


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 14 ఆగస్టు 2025 పేజీలు 9

### లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్ మూసినది తీరంలో వరదనీటి ఉధృతిని పరిశీలించిన కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఏప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,అక్కడ ఏర్పాటు చేసిన బృందాలకు సూచించారు. బుధవారం లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌వద్ద మూసీనదిని జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్యతోకల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నగరంలోని లోతట్టు ప్రాంతాలతోపాటు మూసి పరివాహక ప్రాంత ప్రజలను బృందాలు ఏప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని,బల్దియా, హైడ్రా, పోలీస్ అధికారులతోకల్సి సమన్వయంగా పనిచేయాలని ఆమె సూచించారు. నగరంలో ఏక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం.040-23202813,7416678788కి కాల్ చేసి సమస్యలను తెలియజేసి,అధికారులతో నివృత్తి చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## మూసారాంబాగ్ బ్రిడ్జి పనులు

# నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

▶▶ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ▶▶ వర్షాల నేపథ్యంలో మూసీ నీటి మట్టాలపై నిఘా కొనసాగిస్తూ పరివాహక ప్రజలను అప్రమత్తం చేయాలి





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మూసి పరివాహక ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా , లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవార ఉదయం జీహెచ్ఎంసీ కమిషనర్ మూసారాంబాగ్ , మలక్ పేట సర్కిల్ ల పరిధిలో సంబంధిత డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. మిగతా 2లో

# ముంపును తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ముంపును తగ్గించేందుకు అనేక రకాల పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం సరూర్ నగర్ కట్ట పై గతంలో నిర్మించిన నూతన టన్నెల్ ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తు లో వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సరూర్ నగర్ ప్రాంతంలో, ప్రియదర్శిని పార్క్ మసీదు వద్ద గతంలో మూడు గేట్లు పెట్టడం జరిగింది. దానికి అనుగుణంగా అక్కడే మరో మూడు గేట్లు పెట్టడం జరిగిందని తెలిపారు.నీటిమట్టాన్నీ నియంత్రణ కోసం మూడు గేట్లు పెట్టడం జరిగింది,ఒకవేళ భారీ వర్షాలు పడి చెరువులో నీరు బయటకు వచ్చి కాలనీలు ముంచెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలుగా టన్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ టన్నలింగ్ ఏర్పాటు దాదాపు మూడు, నాలుగు నెలలు నత్తనడకన సాగడం జరిగింది అని,అనుకున్న దానికంటే ఎక్కువ ఖర్చు అవుతుంది అని కాంట్రాక్టర్ తెలపడంతో, అదనంగా డబ్బులు చెల్లించి పనులు చేయించడం జరిగింది. ఎట్టకేలకు పనులు పూర్తి చేయడం జరిగింది.దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే చెరువు యొక్క నీటి మట్టాన్నీ నియంత్రణే మా లక్ష్యం అని తెలిపారు. ఇప్పటికే రెండు మార్గాల ద్వారా నీరు బయటకు విడుదల చేయడం జరిగేది. ఇప్పుడు నిర్మించిన మూడో టన్నల్ వల్ల చెరువులో ఉన్న నీరు త్వరగా బయటకు పోవడానికి వీలు ఉంటుంది. తద్వారా నీరు ఓవర్ ఫ్లో కాకుండా క్రింద ఉన్న కాలనీలు అయిన కోదండరాం నగర్ కాలనీ, వివేకానంద నగర్,కమలనగర్ కాలనీలు ముంపు ప్రాంతం నుంచి రక్షించబడతాయని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో న్యూ గడ్డిఅన్నారం కాలనీవాసుల వరదనీటి సమస్యలు కూడా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవిముదిరాజ్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్, విక్కీ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మూడు, నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురు స్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన దృష్ట్యా అత్యవసరమైతే తప్ప ఇండ్లలో నుంచి బయటకు రావద్దని కోరారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, తీగలు తెగి పడటం, వరద నీరు నిలిచి పోవడం, చెట్లు కూలిపోవడం వంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్ 21111111, ఫోన్ : 040-23225397కు ఫిర్యాదు చేయాలని సూచించారు. రోడ్లపై నీటితో నిండిన గుంటలు ఉండటం, జారిపడటం వంటివి జరిగే అవకాశాలు ఉన్నందున వాహనదారులు డ్రైవింగ్ లో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శానిటేషన్ తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే ఫిర్యాదులపై సంబంధిత క్షేత్రస్థాయిలోని అధికారులకు తక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఓపెన్ నాలాలు పొంగి వరదనీరు సమీపంలోని కాలనీలు, ఇండ్లలోకి చేరకుండా పర్యవేక్షణ చేయాలని వెల్లడించారు. ప్రధాన రోడ్లతో పాటు కాలనీలు, బస్తీలలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా, సాఫీగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మూసారాంబాగ్ బ్రిడ్జి పనులు

# నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి



**మొదటిపేజీ తరువాయి...** మూసారాంబాగ్ వంతెన సహా ప్రగతి లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించారు.
మూసి వెంబడి ప్రయాణిస్తూ నీటి ప్రవాహ ఉధృతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలు, జాగ్రత్తలను సమీక్షించారు.మూసారాంబాగ్ బ్రిడ్జి పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని అన్నారు. టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖలు సమన్వయంతోభద్రత ప్రమాణాలు నిక్కచ్చిగా పాటిస్తూ, వర్షాకాలంలో కనెక్టివిటీనీ పెంచుతూ రవాణా సౌకర్యాలు మెరుగుపరిచే కీలక ప్రాజెక్టులను వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ అధికారులకు సూచించారు.

నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా మూసీ నీటి మట్టాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, సమీప ప్రాంతాల ప్రజల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

వర్షాకాలంలో ప్రజల రక్షణే మా ప్రాధాన్యం. ప్రతికూల వాతావరణంలోనూ ప్రాజెక్టులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలి" అని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఈ సందర్భంగా తెలిపారు.

మూసీ నది పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అధికారిక హెచ్చరికలను గమనిస్తూ , భారీ వర్షాల సమయంలో వరద ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ అన్నారు.

## కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన నారాయణరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ వార్డు అధ్యక్షులు మద్ది నారాయణరెడ్డికి డాక్టరేట్ అవార్డుతో సత్కరించిన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి నారాయణరెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, అంబారెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ప్రథమ వార్షికోత్సవం, బోనాల జాతరకు నర్సారెడ్డి భూపతిరెడ్డికి ఆహ్వానం




దుండిగల్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ సహిత పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు బుధవారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ సహిత పోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవము, బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని నర్సారెడ్డి భూపతిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న రవికుమార్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్, పరిధిలోని నానక్ రామ్ గూడా నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలందరు వారి ఇంటి పై జాతీయ జెండాను ఎగర వెయ్యాలని, వ్యక్తిగత అభిప్రాయాలు, కుల, మత, ప్రాంత అభిప్రాయ బేధాలు కన్నా జాతీయ భావనే అత్యుత్తమ అన్నారు. ప్రతి ఒక్కరూ నా దేశం అని భావించినప్పుడు దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తై 79 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మన ప్రధాని నరేంద్ర మోదీ మన దేశం మన జెండా నినాదంతో ప్రతి ఇంటిపై మన దేశ గౌరవం,మన జెండా ఎగరాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివా సింగ్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, దయాకర్, స్వామి గౌడ్ ,సురేందర్ ముదిరాజ్, మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, నరసింహ రావు, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సామ్రాట్ గౌడ్, కవితా భాయ్, మహిళా మోర్చ డివిజన్ అధ్యక్షురాలు ఉదయ లక్ష్మీ, డివిజన్ నాయకులు బబ్లూ, జితేందర్ సింగ్, రేవతి, శేషి, బెనర్జీ, సత్యనారాయణ, ఆశావరి , శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 3రోజులు..శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈనెల 15, 16, 17 మూడురోజుల పాటు నిర్వహిస్తున్నట్లు శ్రీకృష్ణమందిరం (చిక్కడపల్లి) నిర్వాహకులు తెలుగు విశ్వవిద్యాలసయసం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్, ఆధ్యాత్మికవేత్త పీవీ మనోహర్‌రావు, నంగునూరి చంద్రశేఖర్, డా.కేవీ కృష్ణకుమారి, గోస్వామి డా.నిట్టల గోపాలకృష్ణ అతిథులుగ హాజరవుతున్నారని తెలిపారు. తొలిరోజు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజాలు, భక్తిసంగీతం, జయావెంకటేశ్ చే వేదపఠనం, సూర్యకుమారి బృదంచే విష్ణు సహస్రనామ పారాయణం, రెండోరోజు గంగాగౌరి బృందంచే (పూసనరసింహ ) భజన సంకీర్తన, మూడోరోజు సీహెచ్ త్రినాథరావు, కడియాల ప్రభాకర్‌రావు చే భక్తిగీతాలాపన ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వ సబ్సిడీతో ఆటోల పంపిణీ

-టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ






అమీర్ పేట,మేజర్ న్యూస్: పేదలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో కూడిన ఆటోలను పంపిణీ చేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.సనత్ నగర్ కు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున మంజూరైన ఆటోలను ఆమె బుధవారం పంపిణీ చేశారు.అదే విధంగా చిరు వ్యాపారులకు గొడుగులను అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ పేదల ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అందులో భాగంగానే అర్హులైన వారికి సబ్సిడీతో కూడిన ఆటోలను అందిస్తోందన్నారు.ఆటోలతో ఉపాధి పొందడం ద్వారా లబ్ధిదారుల కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.వీధి వ్యాపారులకు కూడా తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.సనత్ నగర్,అమీర్ పేట,బన్సీలాల్ పేట ప్రాంతాల్లో చాలా మంది వీధుల్లో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు.ఇటీవల కురుస్తున్న వర్షానికి వారు ఇబ్బంది పడటాన్ని తాను గమనించానన్నారు.అందుకే తన వంతుగా వారికి గొడుగులను పంపిణీ చేశానన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలు నాణ్యమైన జీవనశైలిని పొందడానికి ప్రభుత్వం ద్వారా తన వంతు సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

# అభివృద్ధికి సహకరిస్తాం




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ అభివృద్ధికి సహకరిస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరంధ రమేష్, కోదండ సురేష్ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ హయత్ నగర్ నుండి వెళ్తున్న విజయవాడ హైవే రహదారి విస్తరణ పనులకు చేపడుతుండగా, బస్టాండ్ వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించేందుకు గత ఐదేళ్లుగా స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా ఎంతో కృషి చేసినారు కొంతమంది నాయకులు రాజకీయం చేసి అట్టి విగ్రహానికి తొలగించకుండా అడ్డుకున్నారని , సహకరించలేదని తెలిపారు. ప్రస్తుతం పనులు ముమ్మరం కావడంతో బీఆర్ఎస్ తరపున తమ వంతుగా సహకరిస్తామని చెప్పారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు.

# మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల( డ్రగ్స్) వినియోగం, అమ్మకం, సరఫరా వంటి అంశాలకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిజ్ఞను చేయిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహిం చాలని, కళాశాల పరిధిలో ఎవరైనా వాటిని వినియోగిస్తున్నట్లయితే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చునని విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి'లో ఫిర్యాదుకు 'జిహెచ్ఎంసి' స్పందన

### రోడ్డు పక్కన పేరుకున్న రాళ్లు,మట్టి కుప్పలు, పిచ్చి మొక్కలు తొలగింపు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్ మెట్ 136 డివిజన్ పరిధిలోని పాత పోలీస్ స్టేషన్ నుండి రామకృష్ణాపురం వరకు రోడ్డు పక్కన పేరుకు పోయిన రాళ్లు,మట్టి కుప్పలు, పిచ్చి మొక్కలు, ముళ్ళ చెట్లను బుధవారం శాని టేషన్ సిబ్బంది తొలగించారు. ఈ సమస్యను సోమవారం టిడిపి రాష్ట్ర నాయకులు బత్తిని నరసింహా గౌడ్, సోషల్ వర్కర్ షేర్ల అనిల్ తో కలిసి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి హజరై, ఉప కమిషనర్ జకియా సుల్తానాకి ఫిర్యాదు చేశారు. దీనికి స్పందిం చిన డీసీ జకీయా సుల్తానా, శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య సిబ్బంది జెసిబి తీసుకుని వచ్చి క్లీనింగ్ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలమణి, జ్యోతి, దయానం ద్ స్థానికులు పి.సురేష్, పంజా వెంకటేష్, పి.శంకర్ పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ్ రావు, ఆకుల వంశీ జన్మదిన వేడుక





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ్ రావు, ఆయన కుమారుడు ఆకుల వంశీ జన్మదిన వేడుక బుధవారం ఘనంగా జరు పుకున్నారు. వారి నివాసంలో జరిగిన ఈ వేడుకకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి హజరై, కేక్ కట్ చేసి తినిపించా రు. పూలమాల, శాలువాతో వారిరువురుని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశు రాంరెడ్డి, మేకల రాముయాదవ్, మురుగేష్, వెంకన్న, వాసగోని శ్రీనివాస్ గౌడ్ , అమీనుద్దీన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మోనార్ శివశంకర్ రావు -నాగప్రీతి వివాహా వేడుకలో నేతల సందడి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ మలి దశ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకుడు మోనార్ భాగ్యానంద్ రావు ఏకైక కుమారు డు మోనార్ శివశంకర్ రావు %-% నాగప్రీతి దంపతుల వివాహ మహెూత్సవం బుధవారం మౌలాలి మనీషా గార్డెన్స్ లో అంగరంగ వైభ వంగా జరిగింది. ఈ వేడుకకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరివివాహ వేడుకలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హజరై నూతన దంపతులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు.



## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలంటూ అధికారులకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః చారిత్రాత్మకమైన గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలని,అందుకు పూర్తి ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం గోల్కొండ కోటను సందర్శించి,వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను ఉన్నత అధికారులతోకల్సి ఆయన సమీక్షించారు. చారిత్రాత్మక గోల్కొండ కోటలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారిచే జాతీయ జెండా ఆవిష్కరణ,పోలీసుల గౌరవ వందనం,అభివృద్ధి సంక్షేమ పథకాల సందేశం తదితర అంశాలపై సమీక్షించి వేడుకల తుది ఏర్పాట్లను ఉన్నత అధికారులతోకల్సి ఆయన పరిశీలించారు. అతిథులకు ఏక్కడకూడా ఏలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలుగకుండా వేడుకలు అత్యంత ఘనంగా ,గౌరవప్రదంగా నిర్వహిం చబడాలని, ప్రధానంగా ప్రొటోకాల్,భద్రత,ప్రజల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని ఆయన ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతిభావంతమైన పోలీసు సిబ్బందికి పతకాలు ప్రధానంచేసే కార్యక్రమం, గార్డ్ ఆఫ్ ఆనర్,మార్చ్ ఫాస్ట్ తీరునుకూడా ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. వాతావరణ సూచనల ప్రకారం వర్షాల నేపథ్యంలో ఆ దిశగా ।ప్రాధాన్యత ఇవ్వాలని,వాటర్ ప్రూఫ్ షెడ్లు,మెడికల్ క్యాంపులు,గ్యాలరీలు,సీటింగ్ కెపాసిటి,బారికేడ్స్,వాటర్ ప్రూఫ్ జనరేటర్,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, ఎల్.ఈ.డి. స్క్రీన్ల ఏర్పాట్లపై సంబంధిత అధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. నిరంతరం విద్యుత్ సరఫరా,తాగునీరు,పారిశుధ్యం,వైద్య సిబ్బంది,ఫస్ట్ ఏయిడ్ సదుపాయాలు అందుబాటులో ఉండాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి రఘునందన్‌రావు, రాష్ట్ర డి.జి.పి. డా. జితేందర్,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,అడిషనల్ సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,ఐ అండ్ పి.ఆర్. కమీషనర్ సిహెచ్. ప్రియాంక, అదనపు డి.జి.పి. మహేష్ భగవత్,సంజయ్‌కుమార్ జైన్,అదనపు పోలీస్ కమీషనర్ వి.ఎస్.మాన్, డి.జి. ప్రిజన్స్ సౌమ్య మిశ్రా, డి.జి.ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి,ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్యతోపాటు విద్యుత్,బల్దియా,ప్రొటోకాల్,రెవెన్యూ,హెచ్.ఎం.డి.ఏ., సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు ఈ.వి. నరేష్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. జాతి సమైక్యతను దేశభక్తిని నినాదాలతో వివిధ స్కూళ్లలోని విద్యార్థిని విద్యార్థులు బీజేపీ నాయకులు ఈ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు జి. భరత్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి విచ్చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనులు వారి ప్రాణాలను త్యాగం చేసి, ఎన్నో విధాలుగా నష్టపోయి స్వతంత్రాన్ని సాధించారు. వారిచ్చిన స్వేచ్ఛ ఈ రోజు భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచంలో నాలుగో స్థానానికి ఎదగగలిగింది. అమరవీరుల జాతి కోసం అంకితం కావాలని మంచి చదువులు చదివి దేశం కోసం దేశాభివృద్ధలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, నాగేశ్వర్ రెడ్డి, అంబాల రాజేశ్వర రావు, ప్రభు గుప్తా, వెంకటేష్ గౌడ్, హనుమంతు ముదిరాజ్, సందీప్, నరహరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కియో రెఫెరీ కమీషన్ సభ్యులుగా షిహన్ సయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ నియామకం



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃకరాటే ఇండియా ఆర్గనైజేషన్ రెఫరీగా తెలంగాణ రాష్ట్రంనుంచి షిహన్ సయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ నియమితులయ్యారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని తల్కటోర స్టేడియంలో కియో ద్వారా ప్రతినిధి హ్యాంషి భరత్ శర్మ ద్వారా షిహన్ సయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ చేతులమీదుగా ప్రత్యేక బ్యాచ్‌ను అందుకున్నారు. అనంతరం ఇఫ్తేకార్ హుస్సేన్ మాట్లాడుతూ కియోవారు తనకు అప్పగించిన రెఫరీ బాధ్యతలను ఏలాంటి పక్షపాతం లేకుండా నిర్వహిస్తానని,కియో కార్యదర్శి సంజీవ్ రవికుమార్ ఝూంగ్ర,టి.ఎస్.కె.డి.ఏ. అధ్యక్షులు బి. మహేష్‌గౌడ్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు షిహన్ సయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ తెలిపారు.

IN THE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE, CUM VII M, M, R, R, DIST. AT : HAYATHNAGAR
O.S. No. 657 OF 2025
Between:
I, Marati Prasad, S/0 Late Marati Anjaiah, aged about 31 years, Occ : Private Employee, R/o H. No. 7-44, Koheda Village Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District-501 511, Under Turkayamjal Municipality, T.s. & another.
...Plaintiffs
AND
1. The Tahsildar Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District.
2. All Concerned. ...Defendants
To,
All concerned
Know all men by these presents that the plaintiffs Marati Prasad & another had filed the above suit against the Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and All Concerned for Declaring them her Legal Heirs of deceased Late Marati Suvarna, Vide O.S. No. 657 of 2025 on the file of the Addl Junior Civil Judge, Cum VII M.M, Ranga Reddy District at Hayathnagar and the same is posted to 04-09-2025. So, all concerned people are hereby informed that if they got any interest or objection regarding the above case, they may appear before above said Hon'ble court.
AKKI SHEKAR, Advocate

## పర్యవణాన్ని కాపాడుకుందాం జీవనది ఫౌండేషన్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రస్థుత పరిస్థితుల్లో ప్లాస్టిక్ మానవమనగడకు ఎంత ప్రమాదకరం అనేది అందరికి తెలుసు ప్రతి వ్యక్తి డైలీ వాడే ప్లాస్టిక్ ని నిషేదించి గుడ్డ సంచులు, జుట్ సంచులు వాడలని జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మీ దుర్గ అన్నారు.సిద్దార్థ కాలేజీ లో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో లయన్ విజయరంగ మాట్లాడుతు రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు అందరు మట్టి వినాయకులనే వాడలని పకృతి ని కాపాడలని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ రహిత సంచులు పంపిణి చేయటం జరిగింది.ఈకార్యక్రమంలో కిషోర్ బల్లగారు, విజయరంగ గారు సిద్దార్థ కాలేజీ ప్రిన్సిపాల్ మేడం, జీవనది సభ్యులు రఘు ప్రియా , కాలేజీ స్టాఫ్ పాల్గొన్నారు.



22లైబ్రెరియన్స్ డే : ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ పద్మశ్రీ రంగనాధన్ జయంతి లైబ్రెరియన్స్ దేని పురస్కరించుకుని చిక్కడపల్లిలైబ్రరీ లో ఉద్యోగులు నిర్వహించారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# రంగారెడ్డి జిల్లా బిజెవైఎం ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ



- వాడ వాడలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం
- ప్రతి ఇల్లు జాతీయ జెండాతో అలంకరించబడాలి
- వనస్థలిపురం తిరంగా ర్యాలీ సభలో వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరంగారెడ్డి జిల్లా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్‌లోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద ప్రారంభమైన ర్యాలీ వనస్థలిపురం కాంప్లెక్స్ వద్ద ముగిసింది. కాంప్లెక్స్ వద్ద జరిగిన సభా కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు వనపల్ల శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ భారత దేశం స్వాతంత్ర్యం కోసం అనేక మంది మహానుభావులు తమ పాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనకు నేడు స్వేచ్ఛా జీవనం లభించిందన్నారు. యువత ఈ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకొని దేశ అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. తిరంగా పతాకం కేవలం ఒక జెండా కాదు అది మన గౌరవం, మన ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇల్లు జాతీయ పతాకంతో అలంకరించబడితే అది తేశభక్తి ఉత్సాహాన్ని మరింత పెంచుతుందని, ప్రతి పౌరుడు జాతీయ జెండాను గౌరవించాలి, దేశ సమైక్యతకు కట్టుబడి ఉండాలన్నారు. యువతలో దేశభక్తి భావాన్ని నింపడం, జాతీయ ఐక్యతను బలపరచడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వనిపల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పోరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, చింతల అరుణ సురేందర్‌యాదవ్, కల్లెం నవజీవన్‌రెడ్డి, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు హరీష్‌రెడ్డి, శ్రీకాంత్, వనస్థలిపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు కాటం క్రాంతిగౌడ్, విష్ణువర్ధన్‌రావు, జయప్రకాష్, మల్లేష్‌గౌడ్, కిరణ్‌కుమార్, నవీన్‌యాదవ్, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతాఫలమండి బీజేపీ నాయకుడు అంబాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: 79వ స్వాంతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సీతాఫలమండి డివిజన్ లో బీజేపీ సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వర రావు నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు గంగిగోని భరత్ గౌడ్ విచ్చేసారు.

# రెవెన్యూ-పోలీస్-బల్దియా-హైడ్రా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ కల్సి పనిచేయాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వచ్చే 72 గంటల్లో అత్యధిక వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతోకల్సి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల్లో ప్రజలను ఏప్పటికప్పుడు అప్రమత్తంచేయాలని,ఏక్కడకూడా ప్రాణ,ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తుగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పేర్కొన్నారు. జిల్లాలో వచ్చే 72 గంటల్లో అత్యధిక వర్షాలు పడే అవకాశాలు ఉండడంతోపాటు నిరంతరం లోతట్టు ప్రాంతాలు,మూసి పరివాహక ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో నగరంలో ఇండ్లలో నీళ్లు రావడం, ట్రాఫిక్ అంతరాయం,విద్యుత్ సమస్యలు,లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవడం వంటి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ 040-23202813,7416687878అనే నెంబర్లకు కాల్ చేయాలని,నగర




ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని,జిల్లాలోని మండల తహసిల్దార్లకు సెలవులు రద్దుతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యలపై బల్దియా,హైడ్రా అధికారులు, పోలీసులు,రెవెన్యూ అధికారులుకల్సి పని చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటచారి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్‌ను కలిసిన శ్రీ రమణ కాలనీ ఫేస్ 2 కమిటీ సభ్యులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ శ్రీ రమణ ఫేస్ 2 కాలనీ నూతన అధ్యక్షులు మల్లోజు బ్రహ్మచారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు బుధవారం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయకును మర్యాదపూర్వక కలిశారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లిక్కి గోవర్ధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అశోక్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి పృథ్వీ రెడ్డి చంద్రమోహన్ మల్లికార్జున్ రెడ్డి,సురేష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకటేష్ నాయక్, కొండల్ రెడ్డి, రాజు, మహేష్, సౌత్ వెంకట్ రెడ్డి, విక్రమ్ రెడ్డిలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకోసం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మాదక ద్రవ్యాల నిర్మూలనకోసం పెద్ద ఏత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో " నషా ముక్త్ భారత్ అభియాన్ "ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని,మాదక ద్రవ్యాల వినియోగంవల్ల కలిగే నష్టాలను వివరిస్తూ,వాటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంవల్ల యువత వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని,ముందునుంచే పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలపై తగిన అవగాహన కల్పించి,చెడుకు దూరంగా ఉండేవిధంగా చూడాలన్నారు. డి-ఏడిక్షన్ కేంద్రాల్లో మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారికి తగిన చికిత్సలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. నషా ముక్త్ భారత్ అభియాన్ క్యాంపెయిన్ ఐదు ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా అధికారులు,ఉద్యోగులు ,సిబ్బందితో ఆమె ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, డి.ఆర్.ఓ. వెంకటాచారి,దివ్యాంగులు,వయో వృద్ధులు సాధికారిత శాఖ సహాయ సంచాలకులు రాజేందర్ తోపాటు వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'చిత్రాడ'కు ఎక్స్‌రే పురస్కారం...



వ ు ు షీ రా బా ద్ , మేజర్‌న్యూస్ ఃఎక్స్‌రే సాహిత్యమాసపత్రిక 44వ జాతీయ స్థాయి అవార్డులు (2024 సంవత్సరానికి) ప్రకటించారు. ప్రధాన అవార్డుతో పాటు 10మంది కవులకు బహుమతులను ప్రకటించారు. చిత్రాడ కిశోర్ కుమార్ రాసిని కవిత' రాయబడని ఉత్తరం'కవితకు ఉత్తమ కవితా అవార్డును ఇవ్వనున్నారు. ఈమేరకు చిత్రాడ తనకు పురస్కారం రావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

# కవితల పోటీ...!!

ముషీరాబాద్, మేజర్‌న్యూస్ ః సీహెచ్ లక్ష్మీ స్మారక కవితల పోటీ,కవన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, యువతీయువకులు ఈ పోటీలో పాల్గొనేందుకు అర్హులు. ప్రథమ రూ.1000, ద్వితీయ రూ.600, దృతీయ రూ.400 సెప్టెంబర్9న బహుమతి ప్రదానం ఉంటుందని, ఈనెల 29లోపు కవితలను పంపాలని కోరారు. వివరాలకోసం 9247108893 నెంబర్‌కు సంప్రదించవచ్చు. కవనవేదిక, 6-3-609/53, ఫ్లాట్201, కృపాదేవి రెసిడెన్సీ, ఆనంద్‌నగర్ కాలనీ, హైదరాబాద్ 500 004 కు పోస్టు ద్వారా పంపాలని కవి రఘుశ్రీ ఓ పత్రికాప్రకటనలో కోరారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో ప్రజలకు నమ్మకం పెరిగింది మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :బిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన దాసోజు శ్రవణ్ మరియు సత్యనారాయణ గారి పేర్లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియామకానికి పంపిన సందర్భంలో వారిని నియమించకుండా గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ నాటి బిజెపికి సంబంధించిన గవర్నర్ న్యాయవిరుద్ధంగా ప్రవర్తించారని సుప్రీంకోర్టు తీర్పుతో బట్టబయలు అయిందని ఉపేంద్ర అన్నారు ప్రభుత్వం మారిన తర్వాత ఆ కేసు పెండింగ్లో ఉండినా కూడా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చట్ట విరుద్ధంగా కోదండరాం అలీ ఖాన్ పేర్లను పంపుతూ కాంగ్రెస్ బిజెపి ఒక్కటే రాజ్యాంగ వ్యవస్థలను తమ ఆధీనంలో పెట్టుకొని చట్ట విరుద్ధమైన చర్యలతో వారిని విధాన సభకు పంపారని కానీ వారి నియామకం చెల్లదు అని సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ఈ దేశంలో న్యాయవ్యవస్థ ఉన్నదని అన్యాయంగా అప్రాజస్వామిక విధానాలతో రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ఈ దేశంలో సుప్రీంకోర్టు తగిన గుణపాఠం చెబుతుందని ఈ తీర్పుతో రుజువైందని ఆయన అన్నారు ఈ తీర్పుతో ముఖ్యమంత్రికి ఏమాత్రం గౌరవ మర్యాదలు ఉన్న రాజీనామా చేయాలని ఆయన అన్నారు కోదండరాం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పదవులకు ఆశపడి పెదవులు మూసుకోకుండా తెలంగాణ అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల రైతుల బడుగు బలహీన వర్గాల మహిళల దళితుల అభివృద్ధి కోసం గిరిజన అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వంపై తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు ప్రొఫెసర్ గా ఉండి కేవలం కుల పిచ్చితో కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించడమే కాకుండా నాడు ఎలక్షన్ మేనిఫెస్టో రాసి ఆ పార్టీకి జన సమితి మద్దతు తెలియజేసి పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసి తన జీవితంలో సరిచేసుకోలేని తప్పు చేశారని అందుకే ఈరోజు కోర్టు అతనికి తగిన గుణపాఠం చెప్పిందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి ఏమాత్రం మానాభిమానాలు ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రేపు రాబోయే కాలంలో మిగతా ఎమ్మెల్సీ ల కు కూడా పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కూడా ఇదే గతి పడుతుందని ఆయన అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం : మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరమని, అనారోగ్యానికి గురైన బాధితులు దీనిని ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కు చెందిన ధనరాజ్ కుమార్తె ఇటీవల ప్రమాదా నికి గురైంది. తలకు తీవ్రంగా దెబ్బలు తాక డంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరి వైద్య చికిత్స తీసుకుంటుంది. ఈ క్రమంలో ఆమె కుటుంబీ కులు కాంగ్రెస్ నాయకుడు పోతుల వినోద్ యాదవ్ సహాయంతో మైనంపల్లి హన్మంత రావును ఆశ్రయించారు. తమ కుమార్తె వైద్య చికిత్స కోసం ప్రభుత్వం నుంచి సాయం చేయాలని కోరగా, ఆయన వెంటనే స్పందిం చి, సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించి, రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి బాధితురాలు చికిత్స కోసం రూ 2,50,000 ఆర్థిక సహాయం మంజూరు చేశారు. సంబంధించిన ఎల్ఓసి పత్రాన్ని బుధవారం బాధితురాలు కుటుంబ సభ్యులకు మైనంపల్లి హన్మంతరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుం బ సభ్యులు మాట్లాడుతూ, తమ కుమార్తె ఇదే సమస్యతో బాధపడుతూ మొదటిసారి ఆసుపత్రిలో చేరినప్పుడు కూడా మైనంపల్లి హన్మంతరావు రూ 2,50,000/%-%ఎల్ఓసిని అందజేశారన్నారు. రెండో సారి మరో రూ 2,50,000 ఎల్ఓసిని అందజేసి సహాయం చేసిన మైనంపల్లి హన్మంతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు డు కే. నరసింహచారి ఆధ్వర్యంలో కాలనీలో నెల కున్న రోడ్డు, డ్రైనేజ్ సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ మైనంపల్లి హన్మంత రావుకు కాలనీ వాసులు వినతి పత్రం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివి జన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ సలీమ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్,ఎల్లం, చంద్రకాంత్, హమీద్, ఫారుక్, షకీల్, ఫైజల్, మల్లేష్, చరణ్ , ప్రేమ్, ఇర్ఫాన్, నెహ్రూ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, హబీబ్, ట్రెజరర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎండి విభాగం ప్రకటనతో అప్రమత్తమైన అన్ని విభాగాల అధికారులు

**- సమన్వయంతో పనిచేసి వరదల నుండి అధిగమిద్దాం - లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి**

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఐఎండీ విభాగం ఇచ్చిన వర్ష సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అన్ని శాఖల మధ్య సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు జిహెచ్ఎంసి, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి, ట్రాఫిక్ పోలీస్, లా %ಁ% ఆర్డర్, ఎలక్ట్రికల్, సానిటేషన్, అర్బన్ ఫారెస్ట్రీ, ఎంటమాలజీ, స్ట్రీట్ లైట్స్, హైదరాబాద్ మార్షల్స్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ మరియు ఇతర శాఖల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.ఉద్యోగులు మరియు అధికారులు జిహెచ్ఎంసి డీసీ మల్లికార్జున రావు ,ఇంజినీరింగ్ ఈ ఈ కార్తీక్ , డి ఈ రవి చందు , ఏ ఈ లు విజయ్ , కీర్తి రెడ్డి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి విభాగం నుండి డివిజనల్ ఇంజినీర్ సన్యాసి రావు , మేనేజర్ పవిత్ర ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లారెడ్డి , సబ్ ఇన్స్పెక్టర్ లు లక్ష్మణ్ , లక్ష్మణ్ (లా %ಁ% ఆర్డర్) ఎంటమాలజీ ఏయ్ మణి ,ఎలక్ట్రికల్ ఏ ఈ లు శ్రీనివాస్ , పర్వతాలు (బైరామల్గూడ), సానిటేషన్ ఏఎంహెచ్వో నాగేశ్ నాయిక్ , సూపర్వైజర్లు వెంకటచారి, జవాన్ ముకేష్ ,రామ్‌కీ సూపర్వైజర్ ఉపేందర్ ,అర్బన్ ఫారెస్ట్రీ అదినారాయణ, సంజీవ్, స్ట్రీట్ లైట్స్ హనుమంతు, పాపయ్య, హైదరాబాద్ మార్షల్ ఎస్.ఎం.పీరా, డి ఆర్ ఎఫ్ అసిస్టెంట్లు జయప్రకాష్, రాజు, రమేష్ లు



మరియు నాయకులు పల్సం శ్రీధర్ గౌడ్, కందీ కంటి శ్రీధర్ గౌడ్, రోహిత్, శ్రీనాథ్, ప్రవీణ్, నరేంద్ర, అనసూయ లు పాల్గొన్నారు. పలువురు వరదల నుండి అధిగమిచ్చేందుకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా మన హైదరాబాద్‌ను సురక్షితంగా ఉంచేందుకు మనమందరం కలసి పని చేద్దాం అనే నినాదంతో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో ప్రజల రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశంలో దిశ నిర్దేశాలతో పాటు ఆదేశాలు జారీ చేయడమైనది.

# మాదక ద్రవ్యాల కట్టడిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి : జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):మాదక ద్రవ్యాల కట్టడిలో ప్రతి ఒక్కరూ క్రియాశీలకంగా కావాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ పిలుపునిచ్చారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా అధికారులు, సిబ్బంది తో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ జీహెచ్ఎంసీ కమిషనర్ చేయించారు. మాదక ద్రవ్యాల రహిత భవిష్యత్ భారత్ కోసం ఉద్యోగులు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ, సమాజ, దేశ అభివృద్ధిలో యువత పాత్ర ముఖ్యమైనదని అన్నారు. డ్రగ్ ఫ్రీ ఇండియా ప్రచారంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని చెప్పారు. తాము మాత్రమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజం మాదక ద్రవ్యాల విముక్తి కార్యక్రమంలో భాగం చేయాలన్నారు. నగరం, జిల్లా , రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహితంగా చేయాలన్న సంకల్పం తీసుకోవాలన్నారు.
కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, వేణు గోపాల్, పంకజ, గీతా రాధిక, జాయింట్ కమిషనర్ (ఐటీ) రాధ, సీపీఆర్ఓ మహ్మద్ ముర్తుజా అలీ, పీఆర్వో దశరథం పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి : డాక్టర్ ప్రత్యూష



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ ప్రజలకు మెరు గైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని మౌలాలి యుపీహెచ్ సీ వైద్యురాలు డాక్టర్ ప్రత్యూష అన్నారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఆమెను బుధవారం బీఆర్ఎస్ సీని యర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పీహెచ్ సీలో ఏమైనా మౌలిక సమస్యలుంటే తమకు తెలపాలని కోరారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో వాటి ని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ నాయకులు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారు తీ ప్రసాద్, మదన్, అజమ్, జియా తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్‌సాగర్ రిజర్వాయర్‌ను సందర్శించిన జలమండలి ఈడి మయాంక్ మిట్టల్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జల మండలి ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులతో కలిసి వరద పరిస్థితిని పర్యవేక్షించేందుకు హిమాయత్ సాగర్ రిజర్వాయర్‌ను మంగళవారం తనిఖీ చేశారు. అధికారులను ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్న ఈడీ వర్షపాతానికి అనుగుణంగా, రిజర్వాయర్‌ల నీటి మట్టం, గేట్ల నిర్వహణ తదితర అంశాల్లో ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ట్రాన్స్మిషన్ సిజిఎం బ్రిజేష్, జీఎం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అసెంబ్లీ పర్యటన




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :విద్యార్థులకు శాసన ప్రక్రియపై ప్రత్యక్ష అనుభవం కల్పించే లక్ష్యంతో అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు క్షేత్ర పర్యటనను నిర్వహించారు. సీనియర్ ఫ్యాకల్టీ సతీష్ పెండ్యాల, సీనియర్ ఫ్యాకల్టీ అలేఖ్య నాగమోతు ఆధ్వర్యంలో నిర్వహించారు. శాసన వ్యవస్థ, విధానాలు, ప్రజాస్వామ్యంలో శాసనసభ పాత్రపై అవగాహన పెంచే ఉద్దేశ్యంతో వారు విద్యార్థులతో ప్రత్యేక చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి విద్యార్థులకు ఈ ప్రత్యేక అవకాశం కల్పించడానికి సహకరించిన తెలంగాణ శాసనసభ కార్యదర్శి నరసింహ చార్యులు కు అర్థశాస్త్ర %ఐఏఎస్% అకాడమీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సతీష్ పెండ్యాల మాట్లాడుతూ.. తరగతి గదిలో పాఠాలు నేర్చుకోవడం ఎంత ముఖ్యమో, శాసనసభను ప్రత్యక్షంగా చూడడం ద్వారా విద్యార్థులు సిద్ధాంతాన్ని వాస్తవ అనుభవంతో మిళితం చేసుకోవచ్చన్నారు. ఇది భవిష్యత్ సివిల్ సర్వెంట్స్ ఎగ్జామ్స్ కు సన్నద్ధం అయ్యే వారికి సువర్ణ అవకాశమన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ, అనుభవాధారిత విద్య, పౌర అవగాహన, ప్రజాసేవలో విజయానికి కావలసిన నైపుణ్యాల పెంపునకు దోహదపడుతుందన్నారు.ఈ పర్యటనలో పాల్గొనే విద్యార్థులు శాసనసభలో జరిగే చర్చలు, నిర్ణయ ప్రక్రియలు, విధానాల రూపకల్పనపై సమగ్ర అవగాహన పొందుతారని తెలిపారు.

# జల మండలిలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): కేంద్ర సామజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని జలమండలిలో బుధవారం నిర్వహించారు.
జలమండలి ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఈడీ మయాంక్ మిట్టల్ హాజరై ఉద్యోగులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థ వినియోగం తీవ్రమైన సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలకు దారితీస్తుందని, దీనిని ఎదుర్కోవడానికి అందరూ ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్.ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, సీజీఎంలు జీఎంలు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 'వీరంగన' అవార్డుతో గీతం ప్రొఫెసర్‌కు సత్కారం

## ఢిల్లీలో సత్కరించిన భారత నావికాదళానికి చెందిన నావల్ వైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ కు భారత నావికా దళానికి చెందిన నౌకదళ అధికారుల భార్యల సంక్షేమ సంఘం (ఎన్ డబ్ల్యూడబ్ల్యూఏ) ప్రతిష్టాత్మకమైన 'వీరంగన' అవార్డును ప్రదానం చేసింది. సంక్షేమ కార్యకలాపాలు,సమాజ అభివృద్ధికి ఆమె చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఢిల్లీలోని మానెక్ షా కేంద్రంలోని జోరావర్ ఆడిటోరియంలో ఈ అవార్డును బుధవారం ప్రదానం చేశారు. వీరంగన' బిరుదును అద్భుతమైన సామాజిక సహకారాలు అందించిన నావికాదళ అధికారుల భార్యలకు ప్రదానం చేస్తారు. భారత నౌకాదళం, సైన్యం, వైమానిక దళ కుటుంబాల నుంచి పిల్లలను పర్యావరణ అవగాహన కార్యక్రమాలలో పాల్గొనేలా యూత్ ఎకో క్లబ్ లను స్థాపించడంబీ కృత్రిమ మేధస్సు–మెషీన్ లెర్నింగ్ (ఏఐ–ఎంఎల్), సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియాపై నావికులు, అధికారుల కోసం వర్క్ షాపులు నిర్వహించడంబీ పర్యావరణ అనుకూల వీధి నాటకాలను నిర్వహించడంబీ చెట్ల పెంపకం వంటి కార్యకలాపాలకు నాయకత్వం వహించడంబీ రక్షణ శాఖ పిల్లల కోసం ఉచిత ఆర్గానిక్ గార్డెనింగ్ తరగతులను ఏర్పాటు చేయడం వంటివి డాక్టర్ ప్రీతి ప్రభావవంతమైన చొరవలలో ఉన్నాయి. సమాజ సేవలో భాగంగా వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలకు డాక్టర్ ప్రీతి మద్దతు ఇవ్వడం,నావికా మహిళా వ్యవస్థాపకులకు మార్గదర్శనం చేయడం, నావికాదళ అధికారుల భార్యలతో పర్యావరణ దుస్తుల తయారీని ప్రోత్సహించడం, భారత నావికాదళం గురించి అవగాహన కల్పించడానికి సాహస యాత్రలలో పాల్గొనడం వరకు ఆమె కార్యకలాపాలు విస్తరించాయి. అంతేగాక, అంతర్జాతీయ రక్షణ ప్రదర్శన, సదస్సు (ఐడీఈఎక్స్–2023)లో నావికా సమాజానికి ప్రాతినిధ్యం వహించడం, రక్షణ సేవలకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడం,రక్షణ కుటుంబాల స్టార్టప్ లకు మద్దతు ఇవ్వడం వంటి వాటిలో డాక్టర్ ప్రీతి క్రియాశీలంగా పాల్గొన్నారు.సామాజిక సేవతో పాటు డాక్టర్ ప్రీతి సాఫ్ట్ వేర్ డెవలపర్, గీతం ప్రొఫెసర్, సింగిడునమ్, టెక్సాస్ విశ్వవిద్యాలయాల విజిటింగ్ ప్రొఫెసర్, ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ సబ్జెక్ట్ మేటర్ నిపుణురాలు, కౌన్సెలర్, యోగా బోధకురాలు, సంఖ్యా శాస్త్రవేత్త, జ్యోతిష్యంతో పాటు మాస్టర్ రేకి బోధకురాలిగా బహుముఖంగా రాణించడం విశేషం. విశిష్ట గుర్తింపు పొందిన డాక్టర్ ప్రీతిని గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య ,వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు అభినందించారు.

# హిటెక్స్‌లో ఆగస్ట్ 22, 23 తేదీల్లో స్పోర్ట్స్ ఎక్స్‌పో ఇండియా -2025

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : హిటెక్స్‌లో ఆగస్ట్ 22, 23 తేదీల్లో స్పోర్ట్స్ ఎక్స్‌పో ఇండియా%–%2025 8వ ఎడిషన్ జరగనుందనీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈసారి "ఈ–స్పోర్ట్‌ఎక్స్" పావిలియన్ ప్రధాన ఆకర్షణగా ఉండనుంది. 60 ఎగ్జిబిటర్లు, సాంప్రదాయ క్రీడలు%–%ఈ–స్పోర్ట్స్ కలయిక, 35,000%–%40,000 మంది సందర్శకులు హాజరుకానున్నారు.ఎక్స్‌పోలో 5%ఖ ఁ 10ఖ% రన్స్, ఫ్యామిలీ సైక్లింగ్ "పెడల్ పల్స్", పికిల్‌బాల్ టోర్నమెంట్, "గ్రాండ్ క్వీన్" మహిళల క్రికెట్ లీగ్, ఈ–స్పోర్ట్స్ పోటీలు, కేలిస్తెనిక్స్, ఎంఎంఏ, బాక్సింగ్, హైడ్రాక్స్ ఫిట్‌నెస్ ఛాలెంజ్ వంటి అనేక ప్రత్యేక ఈవెంట్లు జరుగనున్నాయనీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఎక్స్ పో లో ప్రవేశం పూర్తిగా ఉచితం. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం , వివరాలను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హిటెక్స్ బిజినెస్ హెడ్ టీ.జి. శ్రీకాంత్ వెల్లడించారు. క్రీడలు, ఫిట్‌నెస్, వెల్‌నెస్, న్యూట్రిషన్ రంగాల్లో దేశంలోని ప్రముఖ %దీ2జ% (బిజినెస్ టూ కస్టమర్స్) ఎక్స్‌పోలో ఈసారి ఈ–స్పోర్ట్స్ ఎక్స్ ప్రత్యేక పెవిలియన్‌ను ప్రారంభించనున్నారనీ వెల్లడించారు.

ఈ ఎక్స్‌పోలో 60 ఎగ్జిబిటర్లు పాల్గొననున్నారు. మొదటి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మరియు రెండవ రోజు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు ఉచిత ప్రవేశం ఉంటుంది. రెండు రోజుల్లో కలిపి 35,000 నుండి 40,000 వరకు సందర్శకులు రానున్నారు. అన్ని వయసుల వారికి అనువైన ఆరు ప్రధాన ఆక్టివిటీలు



ఉంటాయన్నారు.సమావేశం లో హిటెక్స్ బిజినెస్ సెంటర్, ఎన్. నరసింహా రెడ్డి, రీజినల్ బిజినెస్ హెడ్, బిగ్ బాస్కెట్,శ్రీ రాజేష్ వెచ్చ, రేస్ డైరెక్టర్, ఎన్ .ఎం.డి.సి హైదరాబాద్ మారథాన్ ఆర్యన్ రెడ్డి, కో–ఫౌండర్, నీయో అథ్లోస్, స్వాతి వాసిరెడ్డి, డైరెక్టర్ ఫౌండర్, గిగిల్ మగ్,డా. సౌరభ్ సురేఖా, ఫౌండర్ %ఁ% సీఈఓ, సెలబ్రేషన్ మేకర్స్ వంశీ కృష్ణ వి, మెంటర్, తెలుగు ఈ–స్పోర్ట్స్ కమ్యూనిటీ, దేవాకి నాగ విక్రమ్, కమ్యూనిటీ ప్రతినిధి తదితరులు కర్టెన్ రైజర్ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.ఆరోగ్యకరమైన జీవన మిషన్ బిగ్ బాస్కెట్ రీజినల్ బిజినెస్ హెడ్ శ్రీ నరసింహా రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనాన్ని మరింత సులభంగా అందుబాటులోకి తేవడం తమ లక్ష్యం అని అన్నారు.

# వర్చువల్ ఆఫీస్ సొల్యూషన్స్,వర్క్ స్పేస్ లను ప్రారంభించిన ఐకెవా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతదేశంలో స్పేస్ ప్రొవైడర్ లలో పేరెన్నిక కన్న ఐకేవా హైదరాబాద్‌లోని ప్రైమ్ బిజినెస్ హబ్‌లలో వర్చువల్ ఆఫీస్ సొల్యూషన్స్ వర్క్‌స్పేస్‌లను ప్రారంభించింది.స్టార్టప్‌లు,ఫ్రీలాన్సర్లు,ఎస్ఎంఈ లు,అభివృద్ధి చెందుతున్న సంస్థల అవసరాలను తీర్చడానికి అనువుగా రూపొందించామని ఐకెవా బోర్డ్ సభ్యురాలు అర్చన నాయుడువెల్లడించారు.ఈ మేరకు సోమాజిగూడ లొ ఆమెమాట్లాడుతూ... తాము అందిస్తున్న ఆఫీస్ స్పెసులు, కో వర్కింగ్ స్పేసులు, వర్చువల్ ఆఫీస్ వంటి సేవలు ద్వారా స్టార్టప్‌లు ,ఎస్ఎంఈ లకు సులభతరం, సౌకర్య వంతమే కాకుండా వారి ఖర్చుఆదాఅవుతుందాన్నారు.తద్వారా వారివ్యాపార ఉనికిని విస్తరించుకోవచన్నారు.ఈ కొత్త ఆఫర్‌ల తొవ్యాపారస్తులు పూర్తిసమయ కార్యాలయం లేకుండానే ప్రొఫెషనల్ వ్యాపార చిరునామా, మెయిల్,కొరియర్ నిర్వహణ,కాల్ ఆన్సరింగ్ సేవల ద్వార భౌతిక వర్క్‌స్పేస్‌ల ప్రయోజనాలను ఆస్వాదించవచ్చున్నారు.వర్చువల్ కార్యాల యాలద్వారా భారతదేశంలోని వ్యాపారాలు భౌతిక కార్యాలయ స్థలంయొక్క ఖర్చులనుఆదాచేస్తూ వృత్తిపరమైన ఉనికిని, ప్రజాదరణనుపొందవచన్నారు.తద్వారా గణనీయ మైన పర్యావరణ ప్రయోజనాలు,మెరుగైన ప్రొఫెషనల్ ఇమేజ్, విశ్వసనీయత, కార్యాచరణ, ఎలాంటి ఇబ్బంది లేకుండా వ్యాపార విస్తరణ చేసుకోవచ్చన్నారు.రోజురోజుకుహైదరాబాద్‌లో స్టార్టప్‌ల సంఖ్య గణనీయంగా పెరుగు తుందన్నారు. తెలంగాణలో ఏటా 3,000 కంటేఎక్కువ కొత్త వ్యాపారాలు నమోదు అవుతున్నాయన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రంగాలలోని వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం ఐకెవా వర్చువల్ ఆఫీస్ లక్ష్యం అనివివరించారు.వర్చువల్ ఆఫీస్ ప్యాకేజీలు ఇప్పుడు ఐకెవాయొక్క ప్రధాన ప్రదేశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు.భారతదేశంలో వర్చువల్ కార్యాలయాలు ప్రజాదరణ పొందుతున్నాయన్నారు.ఐకెవా డే పాస్‌లు, మీటింగ్ రూమ్‌లు, కాన్ఫరెన్స్ రూమ్‌లు ,ఈవెంట్ స్పేస్‌లను చేర్చడానికి వారి సేవా పోర్ట్‌ఫోలియోను కూడా విస్తరించిందన్నారు. దీని వలన నిపుణులు, వ్యాపారాలు డిమాండ్‌పై సౌకర్యవంతమైన, అధికనాణ్యత పని వాతావరణాలను యాక్సెస్ చేయడం సులభం అవుతుందని నాయుడు తెలిపారు.

# యలవర్తి సంస్మరణ...




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కళామిత్ర, సంస్కృతిక మూర్తి, శంకరం సాహితీ సంస్కృతిక సంస్థ అధ్యక్షులు యలవర్తి రాజేంద్ర ప్రసాద్ సంస్మరణ సభా కార్యక్రమం, ప్రెసిడెంట్, ఎ ఎ టి ఎమ్, హైదరాబాద్ వారి నిర్వహణలో, భారత్ వికాస్ పరిషత్ లో ఘనంగా జరిగింది. యీ కార్యక్రమం లో భాగంగా తొలుత గడ్డం లాలయ్య చౌదరిచే 4 గంటలనుండి, నిర్వహింపబడిన ఘంటసాల సంగీత విభావరి శ్రోతలను రంజింపచేసినది. తదుపరి శ్రీ కృష్ణ రాయబారం నాటకంలోని రాయబార ఘట్టం ప్రదర్శించారు. శ్రీ కృష్ణుడు గా డా. శ్రీ జి. డి. నాయుడు, దుర్యోధనునిగా శ్రీ వై. సురేషబాబు, కర్ణునిగా శ్రీ సోమర స్వామి చౌదరి, అశ్వద్దామ గా శ్రీ బి. నారాయణ స్వామి నటించగా దృతరాష్ట్రునిగా శ్రీ నర్సింగ్ రావు, భీష్మ పాత్రలో శ్రీ మల్లాది వెంకట రమణ, ద్రోనునిగా శ్రీ ఓలేటి శ్రీనివాసాచారి, వికర్ణునిగా డా. శ్రీ ఉప్పాల అంజుబాబు నటించారు. తదుపరి రెండవ సీన్ గా సత్య హరిశ్చంద్ర నాటకం నుండి కాటి సీన్ ప్రదర్శించి ఆద్యంతం ఆహుతులను అబ్బురపరిచారు. హరిశ్చంద్రునిగా శ్రీ రాగాల లక్ష్మీ నాయుడు (తొలిప్రదర్శన) కాగా చంద్రమతి సాయిలక్ష్మీ చాగంటి. నాటకాలకు సంగీత నిర్వహణ డా. శ్రీ నామా చంద్రబాబు నాయుడు కాగా సహకారం శ్రీ టి. వీరబ్రహ్మం అందించారు. ఆహార్యం శ్రీ బి. శ్రీనివాస రావు, సౌండ్. రఘువీర్. నాటక ప్రదర్శనల అనంతరం సభాకార్యక్రమం నిర్వహించి, స్వర్గీయ రాజేంద్రప్రసాద్ గారికి శ్రద్ధాంజలి ఘటించారు. పౌరాణిక నాటక రంగంలో పేరుపొందిన సీనియర్ కళాకారులు శ్రీ బి. నారాయణ స్వామి గారికి, సినీ, టీవీ మరియు రంగస్థల కళాకారులయిన శ్రీ అరికట్ల వెంకటేష్ గారికి మరియు రియల్ ఎస్టేట్ రంగంలో పేరపొందిన ఆదిత్రి గ్రూప్, హైదరాబాద్ నందు సేల్స్ డైరెక్టర్ గాc వున్న శ్రీ మైదుకూరి మస్తాన్ రావు గారికి మరియు ఆదిత్రి గ్రూప్, హైదరాబాద్ నందే సీనియర్ సేల్స్ డైరెక్టర్ గా వున్న శ్రీమతి పి. రామలక్ష్మి గారికి శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారి స్మారక పురస్కారాలు, కార్యక్రమ నిర్వహకులు డా. శ్రీ. జి. డి. నాయుడు గారు, డా. శ్రీ. నామా చంద్రబాబు నాయుడు, రాజేంద్రప్రసాద్ గారి స్మారక పురస్కారాలు అందజేశారు. రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు.. తల్లి కాళికాంబ, భార్య శ్రీమతి ధనలక్ష్మి, కుమారులు శ్రీ నయన్ తేజ్, కుమార్తె గగన కార్యక్రమం లో పాల్గొన్నారు. వైస్ ప్రెసిడెంట్, ఎ ఎ టి ఎమ్, శ్రీ ఇందుకూరి మనోహర్ రాజు గారు కార్యక్రమాలను పర్య వేక్షించారు

# 97వ అవార్డును అందుకున్న రాగరంజని!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాగనాట్యాలయ వ్యవస్థాపకులు ,డైరెక్టర్ రాగరంజని 97వ అవార్డును అందుకున్నారు. శిఖరం ఆర్ట్స్ అధ్యక్షులు జి.కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాగరంజని 100 అవార్డుల స్వప్నానికి చేరువయ్యారు. ఈ కార్యక్రమంలో రాగరంజని గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె ఓ సినీగీతాన్ని ఆలపించారు.సంస్థ నిర్వహించిన 'శ్రావణనాట్యసౌరభం' కార్యక్రమంలో సమాజసేవకురాలు అంజనికుమారి ( పీవీపీ సీఎన్‌సీసీ –కోర్టు ) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగరంజని మాట్లాడుతూ పాజిటివ్ దృక్పథమే మనల్ని జీవితంలో గెలిపిస్తుందని అన్నారు. తన కలను నిజం చేసేందుకు శుభకాలం , దైవం సహకరించడం ఆనందంగా ఉందని అన్నారు. శిఖరం ఆర్ట్స్ నిర్వాహకులు జి.కృష్ణకు ,ముఖ్యఅతిథి అంజనీకుమారికి, తన రాగనాట్యాలయ బాలల పేరెంట్స్‌కు రాగరంజని కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజసేవకురాలు గోరస జయకు గౌరవ డాక్టరేట్ ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ . సమాజసేవకురాలు, గోరస జయకు సమాజసేవలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసారు. డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ (టెక్సాస్ అమెరికా యూనివర్సిటీ)ఈ పీహెచ్‌డీని ప్రదానం చేసింది.నిరుపేదలకు బియ్యంపంపిణి, ఇంటిసరుకులు అందించారు జయ. మణికొండ ప్రాంతంలో పేద విద్యార్థులకు ఉచితంగా ఫీజులు కట్టడం, అభాగ్యులు, అనాథల సేవలో ఆమె తరిస్తున్నారు. అన్నదానం, వరద ప్రాంతంలో బాధితులకు సహాయం అందివ్వడం చేసారు. యూనివర్సిటీ ప్రతినిధులు చేతులమీదుగా ఈ గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడం తనకు ఆనందంగా ఉందని డాక్టర్ గోరస జయ ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

# మల్కాజిగిరిలో 'హర్ ఘర్ తిరంగా - హర్ ఘర్ స్వచ్ఛత' ర్యాలీ

### ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి : డీసీ జకియా సుల్తానా






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగర వేసి 79 వ స్వాతం త్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూ టీ కమిషనర్ జకియా సుల్తానా అన్నారు. మంగళవారం మల్కాజిగిరిలో 'హర్ ఘర్ తిరంగా – హర్ ఘర్ స్వచ్ఛత' కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీ జకియా సుల్తానా ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో మల్కాజిగిరి బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, మల్కాజిగిరి సర్కిల్ అధికారులు అంద రూ జాతీయ జెండాను చేతబూని పురవీధుల్లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు సుమారు 500 మంది విద్యార్థులతో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా డీసీ జకియా సుల్తానా మాట్లాడుతూ, ఈ సారి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని సూచిం చారు. ఎందరో మహనుభావుల పోరాటం, ప్రాణత్యాగం వల్లనే మన దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించిందన్నారు. ఆ మహనీయుల ను స్మరిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిస రాలలో జాతీయ జెండాను ఎగుర వేయాలని డీసీ పిలుపునిచ్చారు. అదే విధంగా స్వచ్ఛత పై మల్కాజిగిరి ప్రజలకు మరింత అవగాహ న కల్పించటానికి ఈ ర్యాలీ నిర్వహించినట్లు ఆమె చెప్పారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని అన్ని కాలనీలు, మురికి వాడలలో సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ కోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉదయం 6:30 గంటలకు 141 గౌతంనగర్ డివిజన్ సంబంధించిన స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్లు, మల్లికార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ వారితో కలిసి డివిజన్ లో చెత్త సేక రణ పై అనేక విషయాలు చర్చించి, ఇందులో లోపాలను సరిదిద్దుకుంటూ ముం దుకు పోతున్నామన్నారు. ప్రతి ఇంటి నుండి తప్ప ని సరిగా చెత్త సేకరణ జరగాలని, యజమానుల నుంచి అధిక డబ్బులు వసూ లు చేయ రాదని, ప్రత్యేక కార్యక్రమాలు ఉన్న ప్పుడు మాత్రమే వారితో మాట్లాడి అదనం గా డబ్బులు అడిగి తీసుకోవాలని డీసీ, స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్లకు సూచించారు. స్వచ్ ఆటో టిప్పర్ డైవర్ తన పరిధిలో బహిరంగ చెత్త ప్రాంతాలు (జీవిపీలు) ఉన్నట్ల యితే వాళ్ల పని తీరు బాగా లేనట్టేనన్నారు. దీనికి స్వచ్ఛ టిప్పర్ కార్మికులు, తన పరిధిలో ఎక్కడ కూడా జీవిపి లేకుండా చర్యలు తీసు కోవాలని ఆమె సూచించారు. అలాగే తమ కుటుంబ సభ్యులు స్వచ్ఛత పాటించేలా విద్యార్థినీ విద్యార్థులు చొరవ చూపాలని, దీనికి విద్యార్థుల సహకారం ఎంతో అవశ్య మన్నారు. దోమల వృద్ధి జరగకుండా ప్రతి వారం ఫ్రైడే - డ్రై డే ను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉపవైద్యాధికారిణి డాక్టర్ కె మంజుల మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులకు మాత్రమే అందించాల న్నారు. బహిరంగ ప్రదేశాలలో ఎవ్వరూ చెత్త వేయరాదని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్ కు చెత్తని ఇవ్వని ఇండ్లను గుర్తించి, ఎరుపు రంగుతో మార్క్ చేయాలని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కొన్ని ప్రాంతాలలో ఎరుపు రంగు మార్క్ ఎందుకు వేయడం లేదని ఆమె ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎంటమాలజిస్ట్ వనజ, మిష న్ స్వచ్ఛభారత్ సభ్యురాలు యశస్విని రెడ్డి, సంపత్ రెడ్డి, పేకో మాత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ జ్యోతి, మేధా, శానిటరీ జవాన్ లు, ఎస్ఎఫ్ఏ లు నర్సింగరావు, ఎల్లయ్య, రాములు, శేఖర య్య,గిరి, అలి,నవాజ్, లక్ష్మీబాయి,అంజయ్య , జడ్పీహెచ్ ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయులు, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కేర్ ఫర్ విజన్: డయాబెటిస్‌లో రేటినల్ హెల్త్

### సరోజినీ దేవి కంటి ఆసుపత్రి, ప్రాదేశిక నేత్ర వైద్య శిక్షణా సంస్థ, హైదరాబాద్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మధుమేహ రోగులలో 20% వరకు రేటినల్ సమస్యలు వస్తాయిబీ 10 ఏళ్లపాటు సరైన చికిత్స లేని పక్షంలో ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని " అని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైస్ చైర్ డాక్టర్ రాజీవ్ పప్పూరు తెలిపారు. కేర్ ఫర్ విజన్: డయాబెటిస్‌లో రేటినల్ హెల్త్, రోగుల ఆధ్వర్యంలోని మధుమేహ సంస్థ, రిజిస్టర్డ్ నాన్-ప్రాఫిట్ బ్లూ సర్కిల్ డయాబెటిస్ ఫౌండేషన్, సరోజినీ దేవి కంటి ఆసుపత్రి ప్రాదేశిక నేత్ర వైద్య శిక్షణా సంస్థ, హైదరాబాద్ సంయుక్తంగా కేర్ ఫర్ విజన్: డయాబెటిస్‌లో రేటినల్ హెల్త్ పేరుతో బహుళ పక్షాల వర్క్‌షాప్‌ను నిర్వహించాయి. ఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యం మధుమేహ రోగుల్లో కంటి సమస్యలపై అవగాహన పెంపొందించడం, తొలిదశలోనే గుర్తించడం, సమయానికి సరైన చికిత్స అందించడం. ఈ కార్యక్రమంలో మధుమేహంతో జీవిస్తున్న వారు, ప్రముఖ నేత్ర వైద్యులు, వైద్యులు, ప్రజా ఆరోగ్య నిపుణులు, ప్రభుత్వ ప్రతినిధులు ఒకే వేదికపై కలుసుకున్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రత్యేక, సృజనాత్మక ఇంటరాక్టివ్ వర్క్‌షాప్. 2 ప్యానెల్స్‌లో నేత్ర వైద్యులు, విట్రోరెటినల్ నిపుణులు, ఎండోక్రైనాలజిస్టులు, మధుమేహం %బఅఖు% వ్యక్తులు పాల్గొన్నారు. రెండవ ప్యానెల్: ఓ సి టి విట్రియల్ ఇంజెక్షన్లు, కొత్త చికిత్సా పద్ధతులు వంటి అధునాతన డయాగ్నస్టిక్ టెక్నాలజీలపై చర్చ. అవగాహన, చౌకైన చికిత్స కలిసినప్పుడు, నష్టం నియంత్రించడమే కాకుండా కొంతవరకు తిరిగి సరిచేయవచ్చని నేత్ర వైద్యులు డాక్టర్ బి ఆనంద్ కుమార్, డాక్టర్ మాధురి, ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ రాకేష్ సహాయ్, మధుమేహ పేషెంట్ అడ్వకేట్స్ చైతన్య (టైప్ 2 డయాబెటిస్) పారినాజ్ (టైప్ 1 డయాబెటిస్) పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్ సిరీస్ ముంబైలో ప్రారంభమై, తర్వాత హైదరాబాద్‌లో నిర్వహించబడింది. త్వరలో చెన్నై ఇతర నగరాల్లో కూడా జరగనుంది. ఈ కార్యక్రమం, రాబోయే యునైటెడ్ నేషన్స్ హై-లెవల్ మీటింగ్ ఆన్ %-% 2025 లక్ష్యాలకు అనుగుణంగా, సమాజ ఆధారిత, బహుళ రంగాల భాగస్వామ్యంతో చూపును కాపాడటానికి, మధుమేహ ఫలితాలను మెరుగుపరచడానికి పిలుపునిస్తోంది.

## ఆపరేషన్ సింధూర్ ఇచ్చిన స్ఫూర్తితో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరపుకోండి

### మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ ఇచ్చిన స్ఫూర్తితో ఈసారి 79 స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకుని, తమ దేశభక్తిని చాటు కోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. బుధవారం ఆయన శివపురిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాలను పంపిణి చేశారు. అనంతరం కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ దేశం కోసం ఎందరో సైనికులు ప్రాణాలను త్యాగం చేశారని, ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్థాన్ పై భారత దేశం ఘన విజయం సాధించిన ఈ సందర్బం గా 79 స్వాతంత్ర దినోత్సవాన్ని అందరూ ఆనందంగా, ఘనంగా జరుపుకోవాలని కోరారు. తమ కుటుంబంతో సహా వారి ఇంటి పైననే జాతీయ జెండా ఎగుర వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గణేష్ ప్రకాశన్, సోమా



శ్రీనివాస్, రవి, శ్రీనివాస్, ఝాన్సీ, గణేష్, బాబు, రవి శం కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లెన్‌డేల్ పాఠశాల గోడలపై స్ఫూర్తిదాయక చిత్రాలు



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకుని, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని గ్లెన్‌డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు తమ పాఠశాల గోడలను శక్తివంతమైన కుడ్యచిత్రాలతో అలంకరించారు. "వికసిత్ భారత్ కథలు: నేషన్ ఫస్ట్, ఆల్వేస్ ఫస్ట్" శీర్షికతో చేపట్టిన ఈ ప్రత్యేక కళా చొరవలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 20 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కుడ్యచిత్రాలు భారత సాంస్కృతిక వారసత్వం, శాస్త్ర-సాంకేతిక అభివృద్ధి, పేదరిక నిర్మూలన, మహిళా-యువ సాధికారత, రైతు సంక్షేమం వంటి ప్రధాన అంశాలను ప్రతిబింబించాయి. గోడ మధ్యభాగంలో ప్రధానమంత్రి చిత్రపటం, ఇరువైపులా స్వచ్ఛ భారత్ మరియు ఆపరేషన్ సిందూర్ పై ప్రత్యేక చిత్రణలు ఆకట్టుకున్నాయి. 60 అడుగుల విస్తీర్ణంలో రూపొందిన ఈ కళాఖండం శాంతి, సామరస్యం, సేవ వంటి జాతీయ విలువలను ప్రతిబింబించింది. పాఠశాల డైరెక్టర్ మిను సలూజా మాట్లాడుతూ, "ఈ గోడలు ఇప్పుడు దేశ గౌరవం, వారసత్వం, అభివృద్ధి పథాన్ని చెబుతున్నాయి. విద్యార్థులు తమ ఆలోచనలను రంగులు, సృజనాత్మకత, దృఢనిశ్చయంతో వ్యక్తపరచడం గర్వకారణం" అన్నారు. 9వ తరగతి విద్యార్థి అద్వైత కొల్లి మాట్లాడుతూ, "ఈ రోజు మన స్వాతంత్ర్య వీరులను స్మరించడమే కాక, అభివృద్ధి చెందిన, ఐక్య భారతదేశంపై మా కలలను చిత్రించగలిగాం" అని భావోద్వేగంగా పేర్కొన్నాడు. గ్లెన్‌డేల్ స్కూల్ ఇలాంటి సృజనాత్మక-సామాజిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, పౌరబాధ్యత, సృజనాత్మకతను పెంపొందిస్తోంది.

## వికలాంగుల సేవకు 'అమేజింగ్ ఇండియన్స్' అవార్డు




ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ప్రముఖ ఆంగ్ల వార్తా ఛానల్ టైమ్స్ నౌ నిర్వహించిన "అదానీ సమర్పించిన అమేజింగ్ ఇండియన్స్ అవార్డ్స్ 2025" ఢిల్లీలో ఘనంగా జరిగింది. సమాజంలో సానుకూల మార్పులు తీసుకొస్తున్న వ్యక్తులను ప్రతి సంవత్సరం గుర్తించి సత్కరించే ఈ వేదికలో, ఈ ఏడాది దేశం నలుమూలల నుండి 13 మంది అసాధారణ వ్యక్తులు గౌరవం పొందారు. హైదరాబాద్‌కు చెందిన రఘు నరసింగస హుబ్బళ్లి వికలాంగుల సంక్షేమం కోసం చేస్తున్న అంకితభావ సేవలకు గాను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్నారు. కర్ణాటకలోని ఇల్కల్‌లో పేద కుటుంబంలో జన్మించిన రఘు చిన్ననాటే పోలియో బారిన పడ్డారు. తల్లి కుష్టు వ్యాధితో పోరాడుతుండగా, మౌలిక సదుపాయాల లోపంతో, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల బాల్యంలోనే భిక్షాటన చేయాల్సి వచ్చింది. చదువుకునే అవకాశం లేకున్నా, తన జీవితాన్ని మార్చుకోవాలన్న దృఢసంకల్పంతో నైట్ స్కూల్‌లో చేరి 7వ తరగతి పూర్తి చేశారు. వికలాంగులు, ముఖ్యంగా వికలాంగ మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన రఘు, 2004లో 30-40 మంది వికలాంగులతో కలిసి 'ఆశాదీప' అనే సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ప్రతి సంవత్సరం 3,400 మంది జీవితాలను ప్రభావితం చేస్తూ, ప్రారంభ దశలోనే పిల్లల్లో వికలాంగతను గుర్తించి నివారించడానికి కృషి చేస్తోంది. శాస్త్రీయ పద్ధతుల ద్వారా 0 నుండి 10 సంవత్సరాల లోపు పిల్లల్లో మానసిక, శారీరక లోపాలను గుర్తించి, పరిష్కార మార్గాలను అందిస్తోంది. రఘు హుబ్బళ్లి సాధన, సామాజిక సేవ పట్ల నిబద్ధత దేశానికి ప్రేరణగా నిలుస్తోంది.

## శ్రీ రమణ కాలనీ ఫేస్ 2 లో నీటి సమస్యకు చెక్

### సొంత నిధులతో కాలనీలో బోర్ వేయించిన లింగం యాదవ్



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :శ్రీ రమణ కాలనీ ఫేస్ 2 లో కాలనీవాసులు ప్రధానంగా నీటి సమస్యతో బాధపడుతున్నారు. అట్టి సమస్య నేటితో తీరుతుందని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని పార్క్ లోపల లింగం యాదవ్ సొంత నిధులతో బోర్ వేయంచడం జరుగుతుందనీ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మల్లేష్ మోటార్ అందించారు. ఈ సందర్భంగా ఇరువురికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాలనీ అధ్యక్షులు బి బ్రహ్మాచారి, జనరల్ సెక్రటరీ ఎల్ గోవర్ధన్ రెడ్డి, కాలనీ వాసులు వాసుదేవ రావు, సుధాకర్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, అశోక్ గౌడ్, గోపాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పృథ్వీ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాజవర్ధన్ రెడ్డి, డి సురేష్ రెడ్డి, వెంకటేష్, ఎం మల్లికార్జున్ రెడ్డి, కొండల్ రెడ్డి, నారాయణ్ గౌడ్, యాదవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్ నాయక్, మహేష్, పి రాజు,పెద్ద బ్రాహ్మాచారి , ఇబ్రహీం, రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో హస్తం గెలుపును ఎవ్వరూ ఆపలేరు : అంజన్ కుమార్ యాదవ్



– ప్రజల్లో ఉంటున్న నాయకునికి అవకాశం ఇవ్వాలని నేతల డిమాండ్

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజవర్గానికి రానున్న ఉప ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ ఆశా భావం వ్యక్తం చేశారు. చాయ్‌పే చర్చ కార్యక్రమంలో భాగంగా గోకుల్ థీయేటర్‌లో బుదవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు జూబ్లీహిల్స్‌గా ఉన్న నియోజకవర్గం గతంలో ఖైరతాబాద్‌గా పీజేఆర్ నాయకునిగా కాంగ్రేస్ పార్టీకి కంచుకోటగా ఉండేది. అనంతరం ఇతర పార్టీలు చేసిన మోసపూరిత వాగ్ధానాలను నమ్మి గత 10 యేండ్లుగా వారికి అవకాశం ఇచ్చినప్పటికి నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా పాలనను చూసి కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు హస్తం పార్టీకి అండగా నిలుస్తున్నారు. రానున్న ఎన్నికల్లో అధిష్టానం ఎవ్వరికి అవకాశం ఇచ్చినా పార్టీ గెలుపుకు మనమందరం కృషి చేయాల్సిన అవసరముందని సూచించారు. ఎంపిగా 7 నియోజకవర్గాల ప్రజలతో అనుబంధం ఉంది వారి సంక్షేమానికి, బస్తీల అభివృద్ధికి నేను చేసిన కృషిని నేడు గుర్తు చేసుకుంటున్నారంటే ప్రజలకు నాపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందన్నారు. భారతదేశం అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పదవులను త్యాగం చేయడంతో పాటు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన సోనియా గాంధీ లాంటి నాయకురాలుతో మనము కొనసాగుతున్నాము. ప్రజల మనోభావాలను గౌరవిస్తు సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం కానుకగా ఇస్తే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేస్తుంది. ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పేర్కొంటు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ గెలుపుకు నేను చేస్తున్న కృషికి మీరంతా తోడుగా నిలువాలని సూచించారు.

ప్రజల్లో ఉంటున్న నాయకునికి అవకాశం ఇవ్వండి

నియోజకవర్గం ప్రజలకు సుపరిచితులుగా ఉన్న వారికి టికెట్ ఇస్తే గెలుపు సులువు అవుతుంది. ఎంపిగా ప్రజలకు సేవ చేసిన అంజన్ కుమార్ యాదవ్‌కు అవకాశం ఇవ్వాలని తప్పక గెలిపించుకుంటామని అక్కడ ఉన్న నేతలు పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కంజర్ల అశోక్ యాదవ్, నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, పోతరాజు నర్సింగ్, రవి గౌడ్, సర్దార్, ఖాజ, కంజర్ల ప్రనవ్ యాదవ్, విజయ్ యాదవ్, అజయ్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన జలమండలి ఎండీ

- కలుషిత నీరు, సీవరేజి సమస్యలపై ప్రత్యేక దృష్టి - హాట్‌స్పాట్లపై దృష్టి పెట్టాలని ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్‌టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.వర్షాల నేపథ్యంలో సీవరేజి ఓవర్‌ఫ్లో సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్‌ఎంసి, హైడ్రా గుర్తించిన 141 నీరు నిలిచే హాట్‌స్పాట్లను పర్యవేక్షించాలని, ఎక్కడైనా మ్యాన్‌హోళ్లు ఉప్పొంగితే వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. సీవరేజి తరచూ ఓవర్‌ఫ్లో అయ్యే ప్రాంతాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మ్యాన్‌హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలను వెంటనే తొలగించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. తాగునీరు సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచినీటి నాణ్యతను పరీక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్తీలు, లోతట్టు ప్రాంతాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్లోరిన్ బిల్లలను ఇంటింటికి పంపిణీ చేసి, వాటిని వినియోగించి నీటిని శుద్ధి చేసుకునే తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఇప్పటికే ప్రమాదాలు జరగకుండా లోతైన మాన్‌హోల్స్‌కు సేఫ్టీ గ్రిల్లులు



ఏర్పాటు చేశామని, దెబ్బతిన్న మాన్ హోళ్లను ద్వాంసం అయిన మాన్ హోళ్లను, కవర్లను క్రమం తప్పకుండా పునర్నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఎంసిసి ఫిర్యాదులపై ప్రత్యేక పర్యవేక్షణ, ముఖ్యంగా వర్షపు నీరు మురుగులో కలవడం వల్ల కలిగే కలుషత నీరు సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. వీటితో పాటు టర్బిడిటీ ఆధారంగా అలమ్ మోతాదులను సర్దుబాటు చేసి, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (%ఔూ%) స్థాయిలో నీటి నాణ్యతను కాపాడాలని సూచించారు. అలాగే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, సింగూరు రిజర్వాయర్ల వరద పరిస్థితిని ప్రతి గంటకోసారి పర్యవేక్షించి, నీటి ప్రవాహం ఉన్న దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. నిరంతర కార్యకలాపాల కోసం ఐసిసిసి (%×జజజ%) తో పాటు హైడ్రా, జిహెచ్‌ఎంసి పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవవద్దని ఆయన కోరారు. మ్యాన్‌హోళ్లు తెరవడం జలమండలి యాక్ట్‌లోని సెక్షన్ 74 ప్రకారం నేరమని, ఎవరైనా మ్యాన్‌హోల్ మూతలు తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని పేర్కొన్నారు. ఎక్కడైనా నీరు నిలిచినా, మ్యాన్‌హోల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉన్నా జలమండలి కస్టమర్ కేర్ నెంబరు 155313కి ఫోన్ చేయాలని సూచించారు.

# వెంగళరావునగర్‌లో ట్రాఫిక్ కష్టాలు పరిష్కరించండి : డా. రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ కాలనీలో రోజురోజుకు తీవ్రమవుతున్న ట్రాఫిక్ కష్టాలతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంగళరావునగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పంజగుట్ట ట్రాఫిక్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పివి రామ్‌ప్రసాద్‌రావును కోరారు. బుధవారం వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్, చీఫ్ అడ్వయిజర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ రామ్‌ప్రసాద్ రావుకు సమస్య త్రీవతను వివరించారు. వెంగళరావునగర్ కాలనీలో ఎక్కడికక్కడ రోడ్లపై అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా టూ వీలర్స్, ఫోర్ వీలర్స్‌ను పార్కింగ్ చేయడం కొన్ని వాహనాలను నెలల తరబడి రోడ్లపై పార్కింగ్ పెట్టి వెళ్లడం, ఫుట్ పాత్‌లను ఆక్రమించి షాపులను పెట్టుకోవడం అన్ని బస్ సర్వీస్‌లను వెంగళరావునగర్ కాలనీ మీదుగా మళ్లించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, బి, సి, డి టైప్‌లలో మొదలే ఇరుకుకా ఉన్న సందులలో వాహనాల పార్కింగ్‌తో కాలనీ వాసులు నడవలేని పరిస్థితి ఏర్పడిందని, సమస్య తీవ్రతలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూడాలని సిఐ ప్రసాద్‌రావును కోరారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. వెంగళరావునగర్ కాలనీలో పర్యటించి సమస్యలను గుర్తించి కాలనీ వాసులు ఇబ్బం దులు పడకుండా చూస్తానని ట్రాఫిక్ సిఐ రాంప్రసాద్‌రావు హామీ ఇచ్చారు. ఈకార్య క్రమంలో వెంగళరావు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్,చీఫ్ అడ్వయిజర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి, అధ్యక్షులు ఎం. రంగారావు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ టివి రెడ్డి, సారంగరావు, ట్రెజరర్, న్యాయవాది ఎం. లక్ష్మీకాంతరావు, సంయుక్త కార్యదర్శి వాసు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ప్రదీప్‌కుమార్, నాగరాజు, వెంగళరావ్‌న గర్ కాలనీ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులను ఆకర్షించిన భారీ భారత త్రివర్ణ పతాకం

**మొహమ్మద్ క్యాప్ మార్ట్ ఆధ్వర్యంలో ప్రదర్శన**



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని మదీనా సర్కిల్ వద్ద నున్న మొహహ్మద్ క్యాప్ మార్ట్ భవనంపై చుట్టిన భారీ భారత జాతీయ పతాకం నగరంలోని సందర్శకులను ఎంతగానో ఆకట్టుకొంటోంది. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు యావత్ దేశం సన్నాహాలు చేసుకొంటున్న తరుణంలో ఓల్డ్ సిటీలోనున్న మదీనా సర్కిల్‌లోని మొహమ్మద్ క్యాప్ మార్ట్ బాటసారులకు ఆకర్షణ కేంద్రంగా మారింది. మొహమ్మద్ క్యాప్ మార్ట్ యజమాని ఇలియాస్ బుఖారీ ఆధ్వర్యంలో ఈ దుకాణం భవనాన్ని 3,250 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న భారీ భారత త్రివర్ణ తెరతో చుట్టారు. మొహమ్మద్ క్యాప్ మార్ట్ భవనానికి చుట్టిన ఈ భారీ త్రివర్ణ పతాకం అందర్నీ ఆకర్షించింది.

# ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి

**సామాజిక వేత్త లయన్ అన్నెం కోటిరెడ్డి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్:ఈ వర్షాకాల సిజన్ లో ప్రతిఒక్కరు ఒక్క మొక్క నాటాలి మనము పొద్దున్నే 8గంటలకు హల్పాహారం తీసుకుంటే మన జిర్ణ క్రియ దాని పని అదిమొదలు పెడ్తుంది దానివలన మనలో శక్తి ఉత్పత్తి అవుతుంది, అట్లనే ఈరోజు మనము ఒక మొక్క నాటడం వలన భూమి లోపల వేర్లు చొచ్చుకొని పోఇ మొక్క బలంగా ఆరోగ్యం ఉంటుంది, దీని వలన వచ్చే ఎండాకాలమ్ లో మంచి ఆక్సిజన్ అందిస్తూ మనకు చల్లటి నీడను అందిస్తుంది అందుకే ప్రతి ఇంటి కో తులసి,వీధికో వేప మొక్క నాటి ఈ ప్రకృతి లో మనందరం భాగస్వాములు కావాలి అని పర్యావరణ పరిరక్షకులు, ప్రముఖ సామాజిక వేత్త, లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సంకటహర చతుర్థి వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సంకటహర చతుర్థి గణపయ్యకు అభిషేకలతో విశేష పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేసారు. బుధవారం నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ఆలయ పంతులు రాకేష్ , సంకటహర చతుర్థి సందర్భంగా పంచమృతాలు అభిషేకలతో విశేష పూజలు భక్తిశ్రద్ధలతో కనుల పండగ నిర్వహించారు. అన్న ప్రసాదాల దాతలు ఓర్సు లింగస్వామి, వి.ఆనంద్, దండుగుల స్వామి, కే.సంతోష్, రవి కిరణ్, శివశక్తి ఎలక్ట్రికల్ హార్డ్వేర్, సురేష్ , దామెర జగదీశ్వర్ గుప్తాలు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. స్వామివారికి పంచ అమృతాలతో అభిషేకాలు, పూజలు అన్నప్రసాద కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు గోవిందరావు, దేవేందర్ గుప్తా, భవ్యటీవీ, కె వి వి, సత్యనారాయణ, ముక్కర్ల లాలయ్య, కృష్ణ రావు, వెంకట్రావు, మల్లికార్జున్, సునీల్ కుమార్, మహిళలు భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలు జరగాలి

మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి : ఏసీపీ పి.నరేశ్ రెడ్డి





సనత్ నగర్,మేజర్ న్యూస్:రానున్న వినాయక చవితి నేపథ్యంలో ఏర్పాట్లకు సంబంధించి మండప నిర్వాహకులతో సనత్ నగర్ పోలీసులు సమావేశాన్ని నిర్వహించారు.సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి బాలానగర్ ఏసీపీ పి.నరేశ్ రెడ్డి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండప నిర్వాహకులు,గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు,సనత్ నగర్ పీఎస్ పరిధిలోని పెద్దలను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా పోలీసు శాఖ తరపున వినాయక చవితి నవరాత్రులకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని ఏసీపీ తెలిపారు.శాంతి సామరస్య వాతావరణంలో పండుగ వేడుకలు జరిగేలా అన్ని జాగ్రత్తలను తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా మండప నిర్వాహకుల నుంచి సహకారాన్ని ఆశిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా మండప ఏర్పాటు విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షాలు భారీగా కురుస్తున్నందున మండపాలకు వాటర్ ప్రూఫ్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు.అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రధాన రహదారుల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మండపాన్ని ఏర్పాటు చేయాలన్నారు.అదే విధంగా భక్తి సంబంధ కార్యక్రమాలను,ఆధ్యాత్మిక సేవలను మాత్రమే నిర్వహించాలని స్పష్టం చేశారు. పూర్తి భక్తిపూర్వక వాతావరణంలోనే పండుగను జరుపుకోవాలన్నారు.తద్వారా పుణ్యం లభించడంతో పాటు స్థానికులకు కూడా ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని చెప్పుకొచ్చారు.అదే విధంగా త్వరలోనే మండప ఏర్పాటుకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తులు వస్తాయని వెల్లడించారు. అనంతరం సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మండపాల వద్ద ప్రతిరోజూ రాత్రి ఇద్దరిని కాపలాగా ఉంచాలన్నారు.నిమజ్జన సమయంలో విద్యుత్ తీగలకు తగలకుండా తరలించేందుకు వీలున్నంత ఎత్తులోనే గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఎన్ని రోజులు స్వామివారికి పూజలు చేస్తారు,ఎప్పుడు నిమజ్జనం చేసే విషయాన్ని తెలియజేస్తే అందుకు తగిన బందోబస్తును పోలీసుల తరపున ఇస్తామన్నారు.డీజేలకు దూరంగా ఉండాలని,సంప్రదాయ వాయిద్యాలను మాత్రమే వినియోగించాలన్నారు.ఆధ్యాత్మిక వాతావరణంలో,ప్రజల మధ్య సోదర భావం పెంచేలా నవరాత్రి ఉత్సవాలను జరుపుకుందామని పిలుపునిచ్చారు.ఎటువంటి భేషజాలకు తావులేకుండా ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ ఆనందంగా వినాయక నవరాత్రిని జరుపుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు.మండప నిర్వాహకులు, ఉత్సవ సమితి ప్రతినిధులు,వివిధ కాలనీ బస్తీల పెద్ద మనుషులు మాట్లాడుతూ రహదారులపై గుంతలు లేకుండా చూడాలన్నారు.మండపానికి విద్యుత్ సరఫరా చేసే విషయంలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలన్నారు.అదే విధంగా మండప భద్రతకు సంబంధించి నిర్వాహకులనే పూర్తి బాధ్యులను చేయకుండా పోలీసులు కూడా తగిన భద్రతా ఏర్పాట్లను చేయాలని కోరారు.అధిక రద్దీ ఉండే మండపాల వద్ద తగిన బందోబస్తు కల్పించాలని విన్నవించారు.ఐదడుగుల లోపు విగ్రహాలతో మండపాలను ఏర్పాటు చేసే వారికి అనుమతుల విషయంలో వెసులుబాటు కల్పించాలన్నారు.ఆంక్షలు,నిబంధనల పేరిట నిర్వాహకులపై ఒత్తిడి చేయొద్దన్నారు.ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడంలో సహకరించి తద్వారా వినాయక నవరాత్రులు ప్రశాంత వాతవరణంలో జరిగేలా పరస్పర సహకారంతో ముందుకు సాగుదామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు అబ్దుల్ ఖయ్యుం,హరీశ్,రాధాకృష్ణ,అనూషతో పాటు పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కళా రంగాన్ని విమర్శించిన పీపుల్స్ మీడియా అధినేత విశ్వప్రసాద్ తక్షణం క్షమాపణ చెప్పాలి

**- తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్...**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ వెంకటగిరి ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ విభాగంలో నుండి పని చేసిన సభ్యుల పై పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ అధినేత విశ్వప్రసాద్ మాట్లాడిన మాటలను తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఖండిస్తూ, తక్షణమే ఆ వాక్యాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణ వంక, కేస్ రాజీవ్ నాయక్ లు మాట్లాడుతూ... కళాదర్శకులను మాఫియాతో పోల్చుతూ మాట్లాడడం సరికాదని ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తూ నూతన సినిమా విధానాన్ని ప్రపంచస్థాయికి తెలుగు సినిమాలు తీసుకువెళ్లడంలో కళా దర్శకుల కళ ఎంతో ఉందని వారు తెలిపారు. అటువంటి కళా దర్శకులపై విమర్శలు చేస్తూ, పబ్బం సినిమాలో కథను అనుసరించి దర్శకుల ఊహను దృశ్యరూపంలో చూపించే నిరించే కళాదరక్షులు చాలా కీలకం అన్నవిషయం తెలిసినదే సృష్టికి ప్రతిసృష్టిని దృశ్యరూపములో చూపించే మేధాసంపత్తి కలిగిన అతిముఖ్యమైన విభాగమే కళాదర్శకత్వ విభాగమని అంతటి విలువైన /ప్రాముఖ్యత కలిగిన విభాగముపై ఇటీవల ఒక ప్రముఖ మీడియా ఛానలులో "ఆర్ట్ మాఫియా" అంటూ వ్యాఖలు చేసిన సదరు పీపుల్స్ మీడియా నిర్మాత్ర మాటలను కళాదర్శకత్వ / ఆర్ట్ డైరెక్టర్స్ విభాగం ముఖఖంతంతో ఖండిస్తున్నామన్నారు. భారీ నిర్మాణాల పేరుతో విదేశాలకు చెందిన కళానివ్వులను తీసుకువచ్చి సినిమా సెట్స్ ని రూపొందించుకొని అది విఫలమైన తర్వాత ఒకరి ఇద్దరిపై చేయాల్సిన వ్యాఖ్యలను మొత్తం ఆ రంగం పైనే చేయడం సబాబు కాదని మద్రాసు నుండి ఎన్నో ఇబందులకు గురై మన తెలుగు గడ్డ మీద ఒక అంకితభావముతో, నిబద్ధతతో కుటుంబాలకు కూడా దూరమై సినిమాలకు పనిచేస్తున్నఎంతో మంది మన తెలుగు సినీ



ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ సెట్ నిర్మాణములో గతములోలేనటువంటి కాంట్రాక్ట్స్ వ్యవస్థను ప్రోత్సహించడంవల్ల, వారి అవగాహనలోపాలవల్ల నష్టాలు జరుగుతున్నాయని సదరు నిర్మాత తెలుసుకోవాలన్నారు.సినీ పరిశ్రమ ఏర్పడిన తొలినాటి నుండి నేటి సినిమాల వరకు ఎంతో మంది ఆర్ట్ విభాగములో జాతీయ అంతర్జాతీయ స్థాయి కలిగిన నిష్ణాతులైన ఆర్ట్ డైరెక్టర్లా ఇతరత్రా సభ్యులు కళ రంగంలో రాణిస్తున్నారని ఆర్ట్ అన్నది %జూతీశీటవంంఅశీఅ-ఖశ్రీ% గా చూసినప్పుడు ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన రంగం,తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్ అసోసియేషనులో మారుతున్న ప్రస్తుత టెక్నా లజీస్ ని అనుసరించి మెంబర్కి ఉన్న నైపుణ్యతను బట్టే వారికి నియమాల ద్వారా మెంబర్షిప్ ఇవ్వడం జరుగుతుందన్న విషయాన్ని సదరు నిర్మాత గమనించాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## పాలిసీబజార్‌లో టాటా ఎఐఎ మహిళల కోసం రూపొందించిన టర్మ్ ప్లాన్ "శుభ శక్తి" అందుబాటులోకి

హైదరాబాద్, మేజర్ న్యూస్: సంప్రదాయంగా, టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు పురుషులను దృష్టిలో పెట్టుకొని రూపుదిద్దుకోగా, మహిళల ప్రత్యేక అవసరాలు ఎంతోమేర అవగాహనకు దూరంగా ఉన్నాయి. అయితే, నేటి భారతీయ మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ, నేతృత్వ పాత్రలు స్వీకరిస్తూ, వ్యాపారవేత్తలుగా ఎదుగుతూ, ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలను తీసుకునే స్థాయికి చేరుకున్నారు. ఈ మార్పు స్పష్టంగా మహిళల కార్మికశక్తి భాగస్వామ్యంలో కనిపిస్తుంది ః ఇది ఆర్థిక సంవత్సరం 18లో 23.3% నుండి ఆర్థిక సంవత్సరం 24లో 41.7%కి పెరిగింది. ఇది మహిళల ఆర్థిక ప్రభావం మరియు భద్రత పట్ల వారి ఆసక్తిని సూచిస్తుంది. శుభ శక్తి ః మహిళా శక్తికి అంకితం "నేటి మహిళలు తమ ఆర్థిక భద్రత కోసం ముందడుగు వేస్తున్నప్పటికీ, వారు చాలామంది సరైన ఇన్సూరెన్స్ కవచం లేకుండా ఉంటున్నారు. ఇది వారి కుటుంబాలను అనేక ప్రమాదాలకు గురిచేస్తుంది," అని టాటా ఎఐఎ యొక్క చీఫ్ కంప్లైయెన్స్ ఆఫీసర్ గాయత్రి నాథన్ తెలిపారు. "శుభ శక్తి ద్వారా, మేము నేటి మహిళల బలాన్ని ప్రతిబింబించే ఒక స్మార్ట్ పరిష్కారాన్ని అందిస్తున్నాము. ఇది ఆమెకు కుటుంబ భద్రతను, ఆరోగ్య పెట్టుబడిని, మరియు నిర్భయ జీవితాన్ని అందిస్తుంది. ఇది ఆమె కలల్ని, ఆశయాలను మద్దతుగా నిలబెట్టే ప్లాన్." ఈ సందర్భంగా పాలిసీబజార్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ వివేక్ జైన్ మాట్లాడుతూ, "ఇప్పుడు టర్మ్ ఇన్సూరెన్స్ అనేది మహిళల ఆర్థిక ప్రణాళికలో ఓ కీలక సాధనంగా మారుతోంది. ప్రత్యేకంగా మహిళల కోసం రూపొందించిన ఈ ప్లాన్ మహిళల భద్రతను మరింత వేగవంతంగా ముందుకు నడిపిస్తుంది. ఆరోగ్యం వెల్‌నెస్ ఫీచర్లు కలిపి, టాటా, ఎఐఎ శుభ శక్తి ప్రతి ఉద్యోగినీ అవసరాలను తీర్చే సమగ్ర రక్షణ ప్లాన్‌గా నిలుస్తుంది." టాటా ఎఐఎ జరిపిన ఒక సర్వేలో, వివాహితులలో 89% మంది ఇంకా తమ భర్తలపైనే ఆర్థిక నిర్ణయాల్లో ఆధారపడుతున్నారు. 44% మాత్రమే తాము నిర్ణయాలు తీసుకునే అవకాశం వచ్చినప్పుడు స్వతంత్రంగా ఆచరిస్తున్నారు. ఈ గ్యాప్ మహిళల ఆర్థిక అవసరాలకు ప్రత్యేక పరిష్కారాలు అవసరమని సూచిస్తుంది. అయితే, ఈ నేపథ్యంలో సానుకూల పరిణామం ఏమిటంటే, భారతీయ మహిళల ఇన్సూరెన్స్ కొనుగోలు ప్రవర్తన మారుతోంది. పాలిసీబజార్ 2024 సెప్టెంబరులో ఇచ్చిన నివేదిక ప్రకారం, మహిళల టర్మ్ ప్లాన్ కొనుగోళ్లు 80% పెరిగాయి. ఇది మహిళల ఆర్థిక చొరవ మరియు భద్రత పట్ల పెరిగిన ఆసక్తిని సూచిస్తుంది. ఈ నేపథ్యంలో, భారతదేశంలోని ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ టాటా ఎఐఎ , దేశంలోని అగ్రగామి ఇన్సూరెన్స్ బ్రోకర్ పాలిసీబజార్తో భాగస్వామ్యం చేసుకొని, తన ప్రత్యేక మహిళల టర్మ్ ప్లాన్ "శుభ శక్తి"ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ప్లాన్ తక్కువ ఖర్చుతో సమగ్ర రక్షణను అందించడమే కాకుండా, మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడంలో వారిని శక్తివంతం చేస్తుంది. శుభ శక్తి: జీవితంలోని ప్రతి దశలో మహిళలకు తోడుగా మహిళలు పోషించే అనేక పాత్రలను పరిగణనలోకి తీసుకుని, టాటా ఎఐఎ శుభ శక్తి ప్లాన్ అనేది సౌకర్యవంతంగా, సమగ్రంగా అనుకూలంగా రూపొం దించబడింది. తల్లి, కుమార్తె, జీవిత భాగస్వామి, ఉద్యోగినిగా ఉండే ప్రతి మహిళా పాత్రకు ఇది రక్షణ కల్పిస్తుంది.

## కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్: మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం మెయిన్ రోడ్ లో శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీ,మయూరి నగర్ కాలనీ,హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ హై టెన్షన్ లైన్ కింద నూతనంగా నాల మీద కల్వర్టుల నిర్మాణం చేపట్టే ప్రాంతాలను హెచ్ఎండిఏ అధికారులు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... కల్వర్టుల నిర్మాణంతో సమస్యలు తీరుతాయని, మియాపూర్ నుంచి ప్రయాణించే ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారం తో డివిజన్ పరిధిలో మంజూరైన టువంటి పనులను విడతల వారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,ప్రజలకు ట్రాఫిక్ రహిత,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తులా కృషి చేస్తానని,అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఈ విద్యాసాగర్ గారు, ఏఈ ఆశిష్, జెఈ ఐ కె రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం డి ఈ దుర్గా ప్రసాద్, జలమండలి డిజిఎం నారాయణ , మేనేజర్ సునీత గారు, వర్కింగ్ స్పెక్టర్లు నవీన్, లింగయ్య, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# గోపన్‌పల్లి సేవాలాల్ ఆలయంలో చోరీ...

**హుండీలు పగులగొంటి నగదు చోరీ**



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపన్‌పల్లి సేవాలాల్ ఆలయంలో చోరీ జరిగింది.దుండగులు దేవాలయంలోకి చొరబడి అక్కడ ఉన్న రెండు హుండీలను పగలగొట్టి సుమారు రూ.80,000/- నగదు ఎత్తుకెళ్లారు. బుధవారం ఉదయం 5 గంటల సమయంలో ఆలయ పూజారి తలుపులు తెరిచి చూడగా హుండీల పగలగొట్టి ఉన్నాయి. ఈ ఘటన మొత్తం అక్కడి సీసీటీవీ కెమెరాల్లో నమోదైంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హాష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకున్న ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః ఎన్‌డిపిఎస్ యాక్టు కేసులో జైలుకెళ్ళి తిరిగి హాష్ అయిల్‌ను అమ్ముతున్న ఇద్దరు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి సుమారు తొమ్మిది లక్షల విలువైన హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరాలు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన సాహు సోను (31),ఎల్.బి.నగర్ టికెఆర్ కమాన్‌కు చెందిన బండారి రవి తేజ (20),బోయిన్‌పల్లికి చెందిన గిరిలమధ్య మంచి పరిచయాలు ఉన్నాయి. ఈముగ్గురుకల్సి ఏ.పి.నుంచి హాష్ ఆయిల్,గంజాయిని కొనుగోలుచేసి,నగరంలో తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతూ అధికంగా డబ్బులు సంపాదించేవారు. ఈ ముగ్గురు గతంలో ఎన్‌డిపిఎస్ యాక్టుకింద అరెస్టుఅయి,జైలు కెళ్ళి బెయిల్‌మీద వచ్చి,తిరిగి హాష్ ఆయిల్,గంజాయిని అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, తమ పోలీసులు బోయిన్‌పల్లితోకల్సి ఇక్రిసాట్ గేట్ నెం.2 కృష్ణనగర్,ఓల్డ్ బోయిన్‌పల్లి అమ్మేందుకు ముగ్గురు ప్రయత్నిస్తున్నట్లు తెలియడంతో, తమ పోలీసులు చాక చక్యంగా వ్యవహరించి, ఇద్దరిని పట్టుకుని వారివద్దనుంచి సుమారు రూ.8,95,000ల విలువైన హాష్ ఆయిల్, ఓ మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు,మరోకరు పరారీలో ఉన్నట్లు,అతనికోసం గాలిస్తున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎ.నాగార్జున,ఎస్.ఐ.లు ఎం. అనంత చారి,పి. నాగరాజు,ఎస్. కరుణాకర్‌రెడ్డితోపాటు బోయిన్‌పల్లి పోలీసులు పాల్గొన్నారు.

## ఐటీఐలో త్వరలో అడ్మిషన్లు ప్రారంభం - ప్రిన్సిపల్ ఎస్. రేణుకా

చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ పాతబస్తీలోనున్న ఐటీఐ నందు త్వరలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ మేరకు ఎస్. రేణుకా ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 28వ తేదీ నుంచి ఐటీఐ, ఏటీసీ నందు అడ్మిషన్లు ప్రారంభమవుతాయని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోనివారు సైతం అదే రోటజు దరఖాస్తు చేసుకొని సర్టిఫికేట్ల వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆమె కోరారు. ఇప్పటికే ఒకటి, రెండు దఫాలుగా సీట్లు పొంది ఇంకా రిపోర్ట్ చేయని వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.